# మంచిమార్గం

ద్విభాష్యం. వెంకటరమణయ్యగార

[విద్యావంతులైన యువతులు చాకచక్యముతో గ్రామవాసులగు స్త్రీలమధ్య విద్యావ్యాప్తి జేయుటకు ఈ వ్యాసమున ఒక చక్కనిమార్గము సూచింపబడినది.]

ఆవూరు పల్లెటూరవడంచేతనో అంతవరకు ఏ పట్నవాసపుపిల్లల్నీ ఆ వూరువారెవరు చేసికోకపోవడంచేతనో సుశీల ఆవూరు రాగానే చూసినవారంతా చోద్యపడ్డారనడంలో ఆశ్చర్యమేమీలేదు. తప్పనిసరిగా తనకొడుకు రామేశంపట్టుమీద సుశీలని చేశాడుగాని నిజంలో చైనులుగార్కికూడా ఇష్టంలేదు.

సుశీలవచ్చినదిలగాయితు ఇళ్లల్లో ఎన్ని గుసగుసలు బయల్దేరాయో ఎవరు చెప్పగలరు. రామేశంమాత్రం సుశీలమీద ఏవిధమైన అనుమానంలేకుండా సంచరించడమేగాకుండా తనకు పట్నవాసపుపిల్ల లభించినందులకు మహసంతోషిస్తున్నాడు. వచ్చినకొత్తలో సుశీల ఆవూళ్లో ముత్తైదువలతో మాట్లాడుతోంటే అసహ్యంగా చూచేవారుగాని క్రమేపీ ఆ వినయము, సౌశీల్యము, సుగుణ సంపత్తి, పరోపకారపారీణత చూసి ఆదరించేవారు. కొన్నాళ్ళకు సుశీల కనిపెట్టిందేమంటే పల్లెటూళ్లో ప్రజలు పోసుకోలుకబుర్లతో కాలక్షేపంచేస్తారనే విషయమొక్కటి. ఏమంటే ఎన్నిమాట్లు వాళ్లుచెప్పుకున్నా

ఎవర్నిగురించో పనికిమాలినమాటలు. వా
ళ్లింట్లోవీళ్లు వీళ్లింట్లోవాళ్లు నేరాలుఎంచుకో
వడం, అత్తాకోడళ్ళ గొడవలు, మొగుడూ
పెళ్లాల గొడవలు తప్పితే మరేమీచెప్పుకో
వడం ఎప్పుడూ సుశీల వినలేదు. ఇలాం
ముసలివాళ్ళని వదలి తనయీడువాళ్ళతో
సహవాసం చేద్దామనుకుంటే గవ్వలు, గచ్చ
కాయలు ఆడుతూ కాలక్షేపంచెయ్యడంతప్ప
పుస్తకంమొహం చూసినవాళ్లెవళ్లూ ఆవిడకు
కనబడలేదు. ఎలాగైనా ఆవూరువాళ్ళను
బాగుచెయ్యాలని గట్టిగాఆలోచించింది. పురా
ణాలంటే గట్టి నమ్మకముంటుందిఅనేవిషయం
గ్రహించింది. ప్రస్తావనవిషయంలో అప్పు
డప్పుడు చదువుకోమనీ, దేశసేవచెయ్యమనీ
హెచ్చరించేది. ఈమాట లెలాతెలిశాయో
పెద్దాళ్లకందరకు తెలిసిపోయాయి వెంటనే
చదువున్న ఆడది ఈవూళ్లో ఉండకూడదు.
అన్నివిధాల మేము కట్టుదిట్టముచేస్తూంటే
యీరామేశం ఇన్నాళ్ళకి ముప్పుతెచ్చాడు
అని అంతాఅతన్ని దూచబట్టుకున్నారు. కాని
అతనొక్క చిరునవ్వునవ్వి ఊరుకున్నాడు.
అతనిలో ఏమీ చలనంగలగలేదు.

ఏదోఒక పర్వదినంవచ్చింది. మగాళ్లంతా
గోదావరి స్నానానికని వెళ్లిపోయారు. ఆడ
వాళ్లంతా ఇళ్లవద్దనే స్నానాలుచేసి ఉపవా
సాలుచేస్తూ వంట, పెంటలేకపోవడంచేత

కచోటజేరి లోకాభిరామాయణ కాల
క్షేపంచేస్తూండగా సుశీలప్రవేశించి "ఈ వేళ
ూడా ఈ గొడవలెందుకండీ? పుణ్యమా?
ురుషార్థమా? ఏపురాణమో చదువుకో
ూడదా? అంది. ఆమాట అందరికీ
చ్చింది. 'చదివేవారలేరో' అని చల్లగా
అన్నారెవరో. నాకు చేతనైనట్టు నేను
చదువుతా వింటారాఅంటూ భాగవతము
ట్టుకువచ్చి మంచిరక్తిగాఉండే రామనావ
తారము ప్రారంభించి పూర్తిచేసేసరికి ఆడ
ుళయాళము ఆశ్చర్యపోయి ఆయ్యో చను
ప్రసుంటే నయమన్రా అన్నారు. ఆవేళనుండి
సుశీలకు కొంచెం అగ్రస్థానంవచ్చింది. ఇలాటి
ి వృద్ధికావడానికి క్లబ్బుంటేమంచిదని సుశీల
ిమాటు ఎవరితోనో అంది. వెంటనే
మరొక ఆవిడలేచి "ఏమమ్రో చదువువద్దు
సంధ్యవద్దు. ఇలాటి యంత్రాల్లో మనలని
పడగొట్టి పట్నవాసం మాయచేద్దామని
చూస్తోంది లేకపోతే అదేదో పెట్టుమాటుం
దేమిటి? అక్కడ అడ్డమైనమగాళ్ళతోను
తిరుగుతారట, మంచిచెడ్డలులేవట, ఏవేవో
ఆటలాడతారట, పేకాటలాడతారట, డబ్బెట్టి
మీటింగులు చేస్తారుట. నారాయణ అనుకో
గూడదు గాని మొగాడితో కాపురంచెయ్య
ద్దంటారుట. ఇదెక్కడి గోలో కాసి" అని
ప్రారంభించింది. సుశీల చిన్ననవ్వునవ్వి' ఎవరు
చెప్పారండి పిన్నిగారూ! మీకు అన్నీ ఉట్టివి.
క్లబ్బు పెట్టినంతమాత్రాన కానివాళ్ళైపో
తారా? వీళ్ళంతా చదువుకుంటానంటున్నారు
గదా! పనీపాటలేకుండా ఉండే టైములో
నేర్చుకుంటే తప్పేమీలేదు. చూడండి
కొన్నాళ్లుపోయాక మీరేమంటారో. చెప్పుడు
మాటలు చెడ్డవి" అని ఆవిణ్ణి శాంతింపజేసి
పార్వతమ్మగారింటిముందువాకాళీగా ఉం
టుంది గనుక పన్నెండున్నరకంతా అచ్చట
చేరుకోవడానికి రెండుగంటలకు వెళ్లిపోడానికి
ఆవేళనుంచే యేర్పాటుచేసికున్నారు. చదువు
రానితనఈడుపిల్లలకు చిన్నపిల్లలకు అక్షరాలు
ప్రారంభించి చెపుతూండేది. ఒకరోజు పురా
ణము మరొకరోజు ముసలిముత్తైదువలచేత
అనేక రకాల పురాణగాథలకు సంబంధించిన
పాటలు పాడించేది. మంచి అభివృద్ధిలోనికి
వస్తూందికాని తనకోరిక ఇంకానెరవేరడం
లేదు. ఒకరోజున తానో చిన్నలెక్చరిచ్చి
దేశాన్నిగురించి పూర్వమునకు ఇప్పటికీఉండే
తేడాలుచెప్పి ప్రభుత్వాన్నిగురించి మాట్లాడి
ప్రస్తుతపరిస్థితు లెలాతెలుస్తాయో చెపుతూ
టూకీగా తనచేతులోనున్న పేపరులోని
అంశాలు చదివేసరికి అంతా ఆనందంపొంది
రోజూ అలాటిది తెమ్మన్నారు. ఆనాళ్ళు
వెనకవేసుకున్న బాపతో, అడిగితెచ్చుకున్న
బాపతో చందాలు వసూలుచేసి, ఆంధ్ర
పత్రికవగైరాలు తెప్పించడం మంచిదని
సలహాఇచ్చింది కాని మొదట్లో ఎవరూ
ఒప్పుకోలేదు.

కొన్నాళ్లకు ఆవూళ్లో ఎవరెవరేయే
పత్రికలు తెప్పించుతున్నారో అవన్నీ ఓ
మాటుచూసి ఇచ్చేసే పద్ధతిని అచ్చటికి
తెచ్చి చదివి వినిపించి తిరిగి వాళ్ళ ఆడాళ్ల

ద్వారానే పంపేస్తూండేది. సుశీలయందు
మంచి అభిమానం అప్పటితో ఆవూళ్ళో ఆడా
ళ్లకు మగాళ్లకూకూడా ఏర్పడింది. పతివ్రతల
కథలు, పతిభక్తినిగూర్చిన అంశాలు ముచ్చ
టించడంవల్లనో ఏమో స్త్రీలక్లబ్బుయం
దుండే చెడు అభిప్రాయం అంతామార్చు
కున్నారు. ఇలా సమావేశాలు జరుగు
తూన్నా ఆడాళ్లవల్ల మొగాళ్లకు ఏవిధమైన
లోపము, సపర్యలలోగాని, సంచారంలోగాని
కలగకపోవడం బహుజనాదరణీయంగా ఉంది.
కాని సుశీల ఎప్పుడు పరపురుషులకంటబడ
లేదు. కొన్నిరోజులు గడచినవెంటనే సుశీల
వారు తెప్పించుకునే పత్రికలు సంఘంద్వారా
తెప్పించితే డబ్బు తగ్గుతుందని వాళ్లందర్నీ
ఒప్పించి తక్కువచందాకు ఆయాపత్రికలు
తెప్పించింది. ఇప్పటికి అక్షరజ్ఞానమేకాకుండా
పత్రికలుచదివేజ్ఞానం చాలామందికి అల
వడింది. సుశీలకు కొంతతృప్తి కలిగింది.

మరోమాటు ప్రస్తావనలో గాంధినిగూర్చి
మాట్లాడగానే మొహాలు చిట్లించుకున్నారు
ఆడాళ్లు. కాని క్రమంగా ఆ దురభిప్రాయాన్ని
తొలగించి కట్టుబట్టలనుగూర్చి మాట్లా
తూ తీరికగాఉండేటప్పుడు చేసికోగల పనుల్ని
చెప్పి తాను తననేర్పరితనము చూపించ
డానికో రోజు ఏర్పరచి రాట్నముమీద
నూలుతీసింది. తానుతీసిన నూలంతా ప్రద
ర్శించింది. ఆమె మేధాశక్తికి నైపుణ్యాని
అంతా సంతోషించారు. మరోవారంనాటి
కల్లా ఇంటింటా రాట్నాలు వెలిశాయి
ఒక్కనిముషం ఏయింట్లోను వృథాపోవడం
లేదు. ఈ సంగతులన్నీ రామేశం తెలుసు
కుని గ్రామపునరోద్ధరణం ఇలా ఆడాళ్లపల్లె
జరగాలిగాని నెత్తినోరు కొట్టుకు ఉపన్యా
సాలు దంచినా లాభంలేదు. పల్లెల్లోను
ఈవిధంగా స్త్రీలక్లబ్బు లుండాలనీ అను
కుంటూ తనసంతోషాన్ని వెలిబుచ్చుతూ
గాఢమైన ముద్దు సుశీలకు బహుమతి
చేశాడు. సుశీల ఇంతవృద్ధిలోనికి తీసికొని
వచ్చిన క్లబ్బునకు కొన్నాళ్లనుంచి హాజరు
కావడంలేదు. పుట్టింటివారు కావిడిచ్చి తీసు
కుని వెళ్లారుట. మళ్లీ పిల్లాడితో హాజరు
వొచ్చు. అప్పుడుజరిగే అభివృద్ధిమళ్లీ మాట.

ఋణదాత:—పోయినసంవత్సరంనుంచీ పక్షాన కొకమారు బిల్లు పంపిస్తూంటే? ఇంకా డబ్బు యివ్వకుండా—
ఋణస్థుడు:—నిజమే! మీరు బిల్లులు పంపించేది మానేసి వానికయే తపాలచార్జి నా అప్పుకు జమవ్రాసు
కుంటూవుంటే?